


# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం







సంపుటి: 04 | సంచిక: 27 | శుక్రవారం అక్టోబర్ 02, 2026 | పేజీలు: 08 | వెల: రూ.4.00


## స్ఫూర్తి నవోదయ కోచింగ్ సెంటర్‌పై

# చర్యలు ఉండేనా?




**అనుమతులు,**
**భద్రతా ప్రమాణాలపై**
**అధికారుల తనిఖీలు ఎప్పుడూ?**
**ఇరుకు గదుల్లో విద్యార్థుల చదువులు..భద్రతపై ప్రశ్నలు**
**నిబంధనలు పాటిస్తున్నారా? అధికారుల పర్యవేక్షణ ఏది?**
**అనుమతులపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ఎవరిది?**
**తనిఖీలు చేసి నిబంధనల**
**ఉల్లంఘన ఉంటే చర్యలు తీసుకోవాలి**

**హనుమకొండ జిల్లా, మన దునియా ప్రతినిధి:అక్టోబర్ 01**

హనుమకొండ జిల్లాలోని స్ఫూర్తి నవోదయ కోచింగ్ సెంటర్ల నిర్వహణపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విద్యార్థులకు కోచింగ్ అందిస్తున్న కేంద్రాల్లో అనుమతులు, భవన సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక భద్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా తనిఖీలు చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండే కోచింగ్ కేంద్రాల్లో అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లేందుకు సరైన మార్గాలు, తగినంత స్థలం, ఇతర భద్రతా సదుపాయాలు ఉన్నాయా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.అదేవిధంగా స్ఫూర్తి నవోదయ కోచింగ్ సెంటర్లకు ఏయే అనుమతులు ఉన్నాయి? ఏ శాఖ నుంచి అనుమతులు పొందారు? అనుమతులు ఉన్న ప్రాంగణంలోనే తరగతులు నిర్వహిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశాల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్ఫూర్తి నవోదయ కోచింగ్ సెంటర్ల అనుమతులు, భద్రతా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి తనిఖీ




చేపడతారా? లేక ఫిర్యాదులు వచ్చే వరకు వేచి చూస్తారా? అనేది వేచి చూడాలి.

# రైతులకు తీపి కబురు



**మన దునియా,న్యూఢిల్లీ‘అక్టోబర్ 01**

అక్టోబర్ 1 అన్నదాతలకు అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన అమలు చేస్తోంది. రాష్ట్రంలో ఈ పథకాన్ని 2018-19 వరకు అమలు చేసి అనంతరం నిలిపి వేశారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని యాసంగి నుంచి పునరుద్ధరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో కర్షకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం జిల్లాలో ఉన్న వేలాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. గత యాసంగి, వానాకాలం సీజన్‌లలో అకాల వర్షాలు, అధిక వర్షాలతో పంటలు దెబ్బతిని, రైతులు నష్టపోతుంటారు. ఇప్పుడు సర్కార్ తీపికబురు అందించింది.

**గతంలో ప్రకటన విడుదల చేసి...**

గతంలో పంటల బీమాకు నోటిఫికేషన్ విడుదల చేసి రైతుల నుంచి ప్రీమియం తీసుకునేవారు. వరి పంటకు గ్రామం యూనిట్‌గా, మొక్కజొన్న, కంది, పెసర, మినుము, సోయా, వేరుశనగ పంటలకు మండలం యూనిట్‌గా బీమా వర్తింపచేశారు. వాతావరణ ఆధారిత బీమా పరిధిలో వానాకాలంలో పత్తి ఉంటుంది. బ్యాంకుల నుంచి రైతులు పంట రుణం తీసుకునే సమయంలోనే వానాకాలం సీజన్‌కు 2 నుంచి 5 శాతం, యాసంగిలో 1.5 నుంచి 5 శాతం ప్రీమియం బ్యాంకర్లు తప్పనిసరిగా మినహాయించి బీమా కంపెనీకి చెల్లించేవారు. రైతులు చెల్లించిన ప్రీమియానికి సమానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిగిలిన సగం ప్రీమియం రైతు రాయితీగా కంపెనీకి చెల్లించేవి. అప్పట్లో పంట నష్ట పోతే వరికి ఎకరాకు రూ.37,484, పత్తికి రూ.36,282 మొక్కజొన్నకు రూ.18,742 పరిహారం ఇచ్చారు. దాదాపు ఏడేళ్ల వరకు నిలిచిపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. యాసంగిలో అకాల వర్షాలు కురిస్తే వరితో పాటు ఇతర పంటలు, దెబ్బతింటున్నాయి. వర్షాలు లేకపోతే వరి, మొక్కజొన్న, జొన్న తదితర పంటలకు నష్టం జరుగుతోంది. జిల్లాలోని అధిక శాతం మండలాల్లో ఏటా పంటలు దెబ్బతింటున్నాయి. జిల్లాలో యాసంగి సీజన్‌లో వరి ధాన్యం సుమారు 5 వేల మెట్రిక్ టన్నులు. మొక్కజొన్న 2 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాల్లో తడిసినట్లు అంచనా ఉంది. ముఖ్యంగా వడగళ్ల వానతో పంటలకు నష్టం జరుగుతోంది. జిల్లాలో మెట్‌పల్లి, కోరుట్ల, మల్లాపూర్, రాయికల్, జగిత్యాల, మేడిపల్లి, భీమారం, గొల్లపల్లి మండలాల్లో మామిడి వేల ఎకరాల్లో నష్టం జరిగినట్లు ఉద్యానవన శాఖ అధికారులు అంచనా వేశారు. జిల్లాలోని 126 గ్రామాల్లో 5,986 మంది రైతులకు చెందిన 9,393 ఎకరాల్లో వివిధ పంటలను అకాల వర్షాల వల్ల నష్టపోయినట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో అత్యధికంగా మామిడి తోటలకే 6,162 ఎకరాల్లో రైతులకు నష్టం జరిగింది. మొక్కజొన్న 1,521 ఎకరాలు, వరి 1,128 ఎకరాలు, నువ్వులు 582 ఎకరాలల్లో నష్టం జరిగింది.

RNI Number TELTEL/2023/85680
మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
శుక్రవారం
అక్టోబర్ 02, 2026

# అధికారుల తీరుపై వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆగ్రహం

**శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారం లేకుండా ఎందుకు వచ్చారు?**

**దిశా సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి వచ్చే సమావేశానికి శాఖల పూర్తి సమాచారంతో రావాలి**

**అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలి**

**అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి:**

**అధికారుల పనితీరుతోనే ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రజలకు చేరుతాయి**

**వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**






**మన దునియా,వరంగల్:అక్టోబర్ 01**

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమగ్ర సమాచారంతో దిశా సమావేశానికి హాజరుకావాల్సిన అధికారులు పూర్తి వివరాలు లేకుండా రావడంపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. దిశా కమిటీ సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, వచ్చే సమావేశానికి తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో రావాలని స్పష్టం చేశారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యగారు వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, విద్య, మహిళా శిశు సంక్షేమం, రహదారులు, పురావస్తు తదితర శాఖల పరిధిలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిని ఎంపీ సమీక్షించారు. పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు, క్షేత్రస్థాయిలో పరిస్థితులు, చేపట్టాల్సిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**సమగ్ర సమాచారంతో ఎందుకు రాలేదు?**

కొన్ని శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారం లేకుండా అధికారులు సమావేశానికి హాజరుకావడంపై ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. "మీ శాఖకు సంబంధించిన పూర్తి సమాచారం లేకుండా దిశా సమావేశానికి ఎందుకు వచ్చారు?" అని అధికారులను ప్రశ్నించారు. ఇకపై సమావేశానికి వచ్చే ప్రతి అధికారి తన శాఖకు సంబంధించిన పథకాల అమలు, పురోగతి, ఖర్చులు, పెండింగ్ పనులు, సమస్యలు, తదుపరి చర్యలపై పూర్తి సమాచారంతో రావాలని సూచించారు.దిశా సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి ఉన్నతాధికారి హాజరుకాకుండా ఇతర అధికారులు రావడంపై కూడా ఎంపీ ఆరా తీశారు. సంబంధిత జిల్లా స్థాయి అధికారి ఎందుకు హాజరుకాలేదో లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

**తదుపరి సమావేశానికి పూర్తి వివరాలతో రావాలి**

"వచ్చే దిశా సమావేశానికి ప్రతి శాఖ అధికారులు తమ శాఖకు సంబంధించిన పూర్తి సమాచారంతో రావాలి. కేంద్ర పథకాలు ఎంతవరకు అమలవుతున్నాయి? ఎంత నిధులు వచ్చాయి? ఎంత ఖర్చు చేశారు? ఏ పనులు పూర్తయ్యాయి? ఏవి పెండింగ్‌లో ఉన్నాయి? సమస్యలు ఏమిటి? వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి? అనే వివరాలు స్పష్టంగా ఉండాలి" అని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.కేంద్ర పథకాల అమలు పురోగతిపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు. ఐ×ూనాూ కమిటీ లక్ష్యాల్లోనే కేంద్ర పథకాల అమలును పర్యవేక్షించడం, క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించడం, అమలులో సమయపాలనను నిర్ధారించడం ఉన్నాయి.

**ఎంపీ ఫండ్స్ పనులు త్వరగా పూర్తి చేయాలి**

తన ఎంపీ నిధులను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా 90 శాతం కేటాయించినప్పటికీ ఆన్లైన్లో మాత్రం వాటి నమోదు సంఖ్యను తక్కువ చూపడం పట్ల ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీ ఫండ్స్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, పూర్తయిన పనులకు సంబంధించిన చెల్లింపులు కూడా వేగవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన**

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎంపీ సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు శాస్త్రీయ సూచనలు అందించాలన్నారు.

**గర్భిణీల వివరాలు 100 శాతం నమోదు చేయాలి**

వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సందర్భంగా గర్భిణీల వివరాలు 100 శాతం ఎందుకు నమోదు కావడం లేదని డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్యను ఎంపీ డా.కడియం కావ్య ప్రశ్నించారు. గర్భిణీల వివరాలను తప్పనిసరిగా వంద శాతం నమోదు చేసి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మధుమేహ బాధితులకు ఇన్సులిన్ అందుబాటులో ఉందా లేదా పరిశీలించాలని సూచించారు. పేద ప్రజలకు ఇన్సులిన్ కొనుగోలు చేయడం భారంగా మారుతున్నందున ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మేరకు మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తాను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని తెలిపారు. ఓపీ విధానంలో అందుతున్న క్యాన్సర్ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో వంద శాతం అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు.

**బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలపై చర్యలు**

ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా బాలల పరిరక్షణకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని ఎంపీ ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు ఇతర శాఖలు సమన్వయం చేసుకుని బాల్యవివాహాల నిరోధానికి చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రమాద ప్రాంతాలను గుర్తించి చర్యలు**

జిల్లాలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను రహదారుల శాఖ, జాతీయ రహదారుల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రమాదాలకు కారణాలను గుర్తించి అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**వరంగల్ మ్యూజియం అభివృద్ధిపై ప్రతిపాదనలు**

వరంగల్ మ్యూజియం అభివృద్ధికి సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని పురావస్తు శాఖ అధికారులను ఎంపీ ఆదేశించారు. మ్యూజియం అభివృద్ధికి అవసరమైన చర్యలపై అధికారులు దృష్టి సారించాలన్నారు.అధికారుల పనితీరుతోనే ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రజలకు చేరుతాయని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే క్షేత్రస్థాయిలో అభివృద్ధి, మార్పు కనిపిస్తుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.

**టీబీ బాధితులకు పోషకాహార కిట్ల పంపిణీ**

అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య టీబీ బాధితులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. టీబీ బాధితులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడుతూ, పోషకాహారం తీసుకోవాలని ఎంపీ సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్




**మన దునియా, అక్టోబర్ 01,మంచిర్యాల జిల్లా**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మందమర్రి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తనిఖీ చేశారు.మందమర్రి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, మందమర్రి ఎస్ఐ నరేష్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్,స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ కేంద్రం సిబ్బందితో మాట్లాడి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సిబ్బంది బ్యారక్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత, శాఖాపరమైన అంశాలతో పాటు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా నమోదవుతున్న నేరాలు,పెండింగ్ కేసులు,దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు,నేర నియంత్రణ చర్యలు, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ తదితర అంశాలపై స్టేషన్ ఎస్ఐను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని అన్ని విభాగాల పనితీరును సమీక్షించినట్లు తెలిపారు. రిసెప్షన్ కేంద్రం పనితీరు, పెట్రోల్ వాహనాల నిర్వహణ,పెండింగ్ కేసుల పురోగతి, వివిధ విభాగాల పనితీరు, ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించినట్లు పేర్కొన్నారు. మందమర్రి సింగరేణి పారిశ్రామిక ప్రాంతం ఉండటంతో ఇక్కడ ప్రత్యేకమైన సవాళ్లు ఉన్నాయని సీపీ తెలిపారు. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతాల్లో జరిగే దొంగతనాలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్టేషన్ అధికారులకు సూచించారు.గతంలో కేసులు నమోదైన వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచుతూ వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. అవసరాన్ని బట్టి నిబంధనల ప్రకారం గ్యాంగ్ ఫైళ్లను ప్రారంభించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మందమర్రి ప్రాంతంలో నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి నేర రహిత, మాదకద్రవ్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని పోలీస్ అధికారులకు సీపీ అంబర్ కిశోర్ ఝా సూచించారు.ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీస్ సేవలు అందించేలా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శుక్రవారం
అక్టోబర్ 02, 2026

# కలమడుగులో మృతుల కుటుంబాలకు భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శ

## కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 01:**

జన్నారం: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామంలో ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గ్రామానికి చెందిన పెద్దోళ్ల శంకర్ తండ్రి భూమయ్య మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం చిట్యాల భీమన్న, ఎలుకుషి బోడన్న, నీరాటి ప్రకాష్, మహమ్మద్ జమున కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులను కోల్పోవడం ఎంతో బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సమయంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇద్దరు అధికారులు

## రూ.75 వేల లంచం డిమాండ్.. స్వీకరిస్తుండగా పట్టివేత టౌన్ ప్లానింగ్ అధికారి, సీనియర్ అసిస్టెంట్‌పై కేసు నమోదు

**మన దునియా,మొయినాబాద్: అక్టోబర్ 01**

మొయినాబాద్:మొయినాబాద్ మున్సిపాలిటీలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు బుధవారం నిర్వహించిన ట్రాప్‌లో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (ఏవో-1), సీనియర్ అసిస్టెంట్ (ఏవో-2) పట్టుబడ్డారు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం.. మొయినాబాద్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీమతి గుండు వాణి, ఫిర్యాదుదారుడి నిర్మాణాన్ని చట్టవిరుద్ధమైనదిగా పరిగణించి, దానిపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా అధికారిక సహాయం చేస్తానని చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో మొయినాబాద్ గ్రామ పంచాయతీ మాజీ కార్యదర్శి, ప్రస్తుతం మొయినాబాద్ మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్‌గా డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న యలమోని సుదర్శన్ (ఏవో-2) ద్వారా ఫిర్యాదుదారుడి నుంచి రూ.75,000 లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది. సెప్టెంబర్ 30న లంచం మొత్తాన్ని స్వీకరిస్తుండగా సిటీ రేంజ్-2 ఏసీబీ అధికారులు ట్రాప్ నిర్వహించి ఇద్దరినీ పట్టుకున్నట్లు వెల్లడించారు. ఏవో-2 సూచన మేరకు అతని స్వాధీనం నుంచి రూ.75,000 లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. నిందితులైన ఏవో-1, ఏవో-2 తమ విధులను సక్రమంగా, నిజాయితీగా నిర్వహించకుండా అక్రమ ప్రయోజనం పొందేందుకు వ్యవహరించినట్లు ఏసీబీ పేర్కొంది. ఇద్దరు నిందితులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం నాంపల్లిలోని స్రాజు &సాజదీ కేసుల గౌరవనీయ మొదటి అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట



హాజరుపరుస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి పేరు, ఇతర వివరాలను గోప్యంగా ఉంచినట్లు ఏసీబీ వెల్లడించింది. ప్రభుత్వ అధికారి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. అలాగే వాట్సాప్ 9440446106 ద్వారా కూడా ఏసీబీని సంప్రదించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు..

# మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ నిర్వాకం

## తప్పుచేసి వర్కర్లపై నిందిస్తున్న వైనం
## విద్యార్థులను వంట మనుషుల్లాగా చేసి చపాతీలు చేపిస్తున్న తీరు
## ఘటన జరిగినప్పుడల్లా, పై అధికారులను తప్పు తోవ పట్టిస్తున్న కిలాడి ప్రిన్సిపాల్

**మన దునియా,మహబూబాద్ జిల్లా,తొర్రూరు:అక్టోబర్ 01 మహబూబాద్ జిల్లా**

తొర్రూరు పట్టణ కేంద్రంలో అన్నారం రోడ్డు వెళ్లే రహదారి పక్కన ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే, గురుకుల పాఠశాలలో, ప్రిన్సిపాల్ తన ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ, విద్యార్థులను పని మనుషుల్లాగా పని చేయిస్తూ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వర్కర్లపై తోసేస్తూ తన తప్పుదాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ఉన్నత అధికారులకు తప్పుడు సమాచారాన్ని అందిస్తూ, చిరు ఉద్యోగులను వేధిస్తున్న తీరుపై స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈనెల 28 సాయంత్రం 6 గంటలకు విద్యార్థుల చేత కట్టెలు కొట్టించి, విద్యార్థికి పన్ను విరిగి బలమైన గాయమై ప్రమాదానికి గురికాగానే, తను ఎలా తప్పించుకోవాలో మార్గాలు వెతికి, చివరికి అందులో పని చేస్తున్న వర్కర్ ని బలి పశువులు చేస్తున్న తీరుపై అధికారులు దృష్టి సారించకపోవడం చర్చనీయాంశంగా మారింది. తన తప్పుదాన్ని దాచుకోవడం కోసం పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తన గుప్పిట్లో పెట్టుకొని, వర్కర్ తప్పిదం వల్లనే జరిగిందని తన ఇష్టానుసారమైన తీర్మానాలు చేసి వర్కర్ ను సంతకం పెట్టమని, లేదంటే నిన్ను తొలగిస్తానని బెదిరిస్తూ , వాచ్మెన్ ను విధులకు రాకుండా అడ్డుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అదేవిధంగా ప్రిన్సిపల్ తరగతి గదులలో తిరిగి , ఈ ఘటనపై ఎవరు నిజాలు చెప్పకూడదని, విద్యార్థులను కూడా బెదిరింపులకు, గురి చేస్తున్నాడని ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. గత తొమ్మిది సంవత్సరాలుగా వాచ్ మెన్ గా పని చేస్తున్న మంగీలాలను, ప్రిన్సిపల్ నేను చెప్పినట్టు వింటే పై అధికారులతో మాట్లాడుతానని, లేదంటే నువ్వు ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో నిన్ను విధులకు హాజరు కానివ్వనని, వెళ్లగొట్టాడంటే అతని యొక్క వికృతి చేష్టలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యం ఏముంటుంది. ఇంత జరుగుతున్న జిల్లాలో ఉన్నత అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేయకపోవడం విశేషం.

### నన్ను ఏ కారణం చే తొలగిస్తారు సార్ బాధితుడు మంగీలాల్

అదేవిధంగా ఆ పాఠశాలలో గేట్ వాచ్మెన్ గా పనిచేస్తున్న మంగీలాల్, ఆ ఘటనకు



నాకు సంబంధం ఏమిటి సార్, అని ప్రిన్సిపాల్ ను ప్రశ్నిస్తే విద్యార్థి ప్రమాద ఘటనకు నువ్వే బాధ్యత వహించాలి అంటూ వేధిస్తూ తనను డ్యూటీకి రాకుండా అడ్డుకుంటున్నాడని, స్థానిక ఎంపీడీవో నిన్ను తొలగించమని నాకు చెప్పాడని, ప్రిన్సిపాల్ చెబుతున్నాడని ఆయన పేర్కొన్నారు., గత ఎనిమిది నెలల క్రితం కూడా తన భార్య శ్రీదేవి ని కూడా ఏ కారణం లేకుండా తొలగించి, ప్రిన్సిపల్ ఆర్ సి ఓ పై ప్రిన్సిపల్ ఒకరిపై ఒకరు చెప్పుకొని విధులకు రాకుండా అడ్డుకున్నాడని గతంలో ఉన్న ఆర్సీఓకు చెప్పిన ఎలాంటి ప్రయోజనం లేదని, నూతన ఆర్ సి ఓ కూడా అంశంపై కలిసిన , ఎలాంటి ప్రయోజనం జరగలేదని,ఇప్పుడు నన్ను టార్గెట్ చేశాడని బాధితుడు మీడియా ముందు కన్నీరు మున్నీరయ్యారు. ఈ అంశంపై మీడియా ప్రతినిధి స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్లను వివరణ కోరగా, నేను ఎవరిని తొలగించమని చెప్పలేదని, ఒకరిని తొలగించే అధికారం నాకు లేదని, గురుకుల పాఠశాలలో ఆహారం ఏ విధంగా పెడుతున్నారు , విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తున్నారా లేదా పర్యవేక్షుడిగా మాత్రమే నా బాధ్యతలు ఉన్నాయన్నారు. ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపాల్ చెప్పే మాటలకు ఎంపీడీవో మాటలకు ఎలాంటి పొంతన లేకపోవడం తొర్రూరు పట్టణ కేంద్రంలో హాట్ టాపిక్ గా మారింది. కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టి నిజాన్ని నెగ్గు తేల్చి ప్రిన్సిపాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

# నేడు తెలంగాణ కేబినెట్ భేటీ.. 2 డీఏలు, రూ.5 లక్షల బీమా, స్కిల్ వర్సిటీ విలీనంపై బిగ్ డెసిషన్!

## సిద్దిపేట: సోషల్ మీడియా బోయిని బాల్ రాజ్ ముదిరాజ్...

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 01**

తెలంగాణ సచివాలయంలో నేడు మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. దసరా పండుగ కానుకగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మొదటి డీఏ 3.64 శాతం, రెండో డీఏ 2.74 శాతం చొప్పున మొత్తం రెండు డీఏల విడుదలకు ఈ భేటీలో కేబినెట్ ఆమోదముద్ర వేయనుంది.దీంతో పాటు కుటుంబ యజమాని మరణిస్తే రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించే ప్రతిష్ఠాత్మక 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం విధివిధానాలపై మంత్రిమండలి చర్చించనుంది. ఈ పథకాన్ని నవంబర్ 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అలాగే డిసెంబరులో రాష్ట్రంలో నిర్వహించ తలపెట్టిన 'గ్లోబల్ సమ్మిట్' సన్నాహకాలపై మంత్రులతో సీఎం సమీక్షించనున్నారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే అంశంపై కె. కేశవరావు కమిటీ సమర్పించిన నివేదికపై కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకోనుంది. 22(ఏ) నిషేధిత భూముల జాబితా చిక్కుముడులను వీడ్చి ప్రజలకు ఊరట కల్పించడం, నూతన చేయూత పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం పథకం, బతుకమ్మ ఇందిరమ్మ చీరల పంపిణీపై సమగ్రంగా సమాలోచనలు చేయనున్నారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) భూసేకరణతో పాటు సిరిసిల్ల నిరుపేదల ఇళ్ల స్థలాల హక్కులపై కీలక నిర్ణయాలు వెలువడే అవకాశముంది. అలాగే కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, సవరించిన ప్రాజెక్టు అంచనాలు మరియు వానాకాలం ధాన్యం కొనుగోళ్ల కార్యాచరణపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించనుంది.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
Our News Our World
మన అక్షరం - మన ప్రపంచం
శుక్రవారం
అక్టోబర్ 02, 2026

# సవాల్‌కు సిద్ధమా సమ్మిరెడ్డి..?

## ది వరంగల్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు "వేముల భూపాల్" ఘాటు వ్యాఖ్యలు

**మన దునియా ,వరంగల్:అక్టోబర్ 01**

తమపై చేస్తున్న ఆరోపణలకు లారీ అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి వేముల భూపాల్ ఘాటుగా స్పందించారు. "15 ఏళ్ల లెక్కలు చూపించండి.. మా లెక్కలు మేము చూపిస్తాం.. ఆడిట్‌కైనా సిద్ధమే" అంటూ వంగాల సమ్మిరెడ్డికి సవాల్ విసిరారు. 2020లో సమ్మిరెడ్డి అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన అనంతరం లారీ యజమానులు తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, 2023లోనూ కమిటీ కొనసాగిందన్నారు. గత రెండు నెలలుగా కొందరు కాకతీయ లారీ అసోసియేషన్ పేరుతో మరో సంఘం ఏర్పాటు చేసి బయట ప్రాంతాల లారీలను తీసుకొచ్చి స్థానిక లారీ యజమానుల ఉపాధిని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కమలాపూర్ నుంచి లారీ తీసుకురావడంపై జరిగిన స్వల్ప తోపులాటను పెద్దదిగా చూపించి తమపై తప్పుడు కేసులు పెట్టించారని ఆరోపించారు. తమ సంఘంలో 150 మంది సభ్యులు ఉన్నారని, అవసరమైతే అందరూ వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇసుక లారీ అసోసియేషన్ ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తితో కలిసి మరో సంఘం ఏర్పాటు చేయడంపై ప్రశ్నించారు. సభ్యుడు మృతి చెందితే రూ.10 వేల సాయంతో పాటు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. ప్రెస్‌మీట్ సందర్భంగా లారీ అసోసియేషన్ సభ్యులు "వంగాల సమ్మిరెడ్డి డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని భూపాల్ స్పష్టం చేశారు.








# మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను అడ్డుకోవాలి

### థర్డ్ డిగ్రీ వెనుక ఉన్న అధికారులపై చర్యలు ఎప్పుడో?

### వాస్తవాలు రాస్తే కేసులు వేసి వేధిస్తారా?

### పోలీస్ జీప్ డ్రైవర్ ఓ జర్నలిస్టు కొట్టడం ఏమిటి?

**నిజామాబాద్ జిల్లా. మన దునియా**

నిజామాబాద్, జిల్లా ఉపాధి హామీ పథకంలో అవకతవకలపై వార్త రాసిన జర్నలిస్టు బస్వరాజు పై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణలపై ఎడపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు రక్షణ కరువైంది. మే 23 తారీఖున జర్నలిస్ట్ బస్వారాజ్, థర్డ్ డిగ్రీ ఎందుకు? ఉపయోగించారు?

**ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిఎ ఆదేశాలు జారీ చేశారా?**

కానిస్టేబుల్ సుదర్శన్, గంగాధర్, ప్రసాద్ నాగన్న, రైటర్, హెచ్ హెచ్ ఓ, థర్డ్ డిగ్రీ ఉపయోగించడానికి గల కారణాలేంటి? జర్నలిస్ట్ సొంత మండలం సంబంధించిన ఓ సి ఐ. ఫోన్ చేసి. అతనిపై థర్డ్ డిగ్రీ ఉపయోగించండి అని చెప్పడం ఏమిటి? ఈ ప్రశ్నలన్నీ ఉన్నతాధికారులు పరిశీలించాల్సిందిగా. ప్రజల కోసం నిత్యం పనిచేసే జర్నలిస్టులపై కేసులు వేయడం నిజాలు బయటకు రాకుండా చేయడం దారుణమని అన్నారు.. ఆయన గత 20 సంవత్సరాలుగా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో సీనియర్ జర్నలిస్ట్ గా పని చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధులకు దృష్టికి తీసుకువచ్చే జర్నలిస్టు బసవరాజు పై కేసులు వేయడం. దారుణమని అన్నారు.. ఉన్నతాధికారులు లోతుగా విచారణ జరిపించాల్సిందిగా బిజెపి మండల అధ్యక్షుడుకోల ఇంద్రకరణ్ బిజెపి పార్టీ ఎడుపల్లి మండల అధ్యక్షుడు డిమాండ్ చేశారు. ఆరోజు ఆ అధికారి ఫోన్ కాల్ డేటా ఆధారంగా ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. అక్రమ కేసులు పెట్టి జర్నలిస్టులను వేధిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన విమర్శించారు. ప్రజా ప్రతినిధి. ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొస్తే. ప్రభుత్వ అధికారులు. వెంటనే పేపర్లో వచ్చిన ప్రకటనపై ఖండించాలి. కానీ కాంగ్రెస్ నేతలతో చేతులు కలిపి అధికారులు. కేసులు పెట్టడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. బిజెపి పార్టీ తరపున జర్నలిస్ట్ బస్వరాజు పై తప్పుడు కేసు పెట్టారని. నిజాలు రాస్తే కేసులు వేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. నిరుపేద కుటుంబానికి చెందిన. జర్నలిస్ట్ బస్వారాజు కష్టపడుతూ సమాజ సేవ తలు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా నిత్యం కృషి చేసే వ్యక్తిపై కేసులు వేయడం సరికాదని ఆయన అన్నారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనకు ఉంది. అక్రమ కేసులు పెట్టిన వారిపై తీసుకోకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళన చేపడుతాం. తీవ్రంగా స్పందించారు.ప్రజా సమస్యలను ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు లేదా వేధింపులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. తాడేం గ్రామంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన అంశంపై వార్త ప్రచురించిన అనంతరం జరిగిన పరిణామాలపై పూర్తి స్థాయి విచారణ అవసరమన్నారు.రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పీఏ బసవరాజుపై వచ్చిన ఆరోపణలతో పాటు థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణలపై కూడా అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. ఆరోపణలు నిజమని విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇంద్రకరణ్ డిమాండ్ చేశారు.



కోల ఇంద్రకరణ్ బిజెపి పార్టీ ఎడుపల్లి మండల అధ్యక్షుడు

# మురిమడుగు గ్రామస్తులపై ఫారెస్ట్ వేధింపులు ఆపాలి

## పేదల భూములు లాక్కోవద్దు.. ట్రెంచ్ పనులు నిలిపివేయాలి: భూక్యా జాన్సన్ నాయక్





**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 01:**

జన్నారం: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మురిమడుగు గ్రామంలో అటవీశాఖ ట్రెంచ్ హద్దుల వివాదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులను బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుని వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏళ్లుగా మురిమడుగు గ్రామంలో నివాసం ఉంటూ తమ జీవనాధారమైన భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న పేద, రైతు కుటుంబాలకు అటవీశాఖ అధికారులు నోటీసులు జారీ చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. అటవీ భూముల్లోకి ప్రవేశించారంటూ జేసీబీలతో ట్రెంచ్‌లు ఏర్పాటు చేసి హద్దులు నిర్ణయించే చర్యలు చేపట్టడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. పేదల జీవనాధారమైన భూముల విషయంలో అధికారులు తొందరపాటు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. ఏళ్లుగా అక్కడ నివసిస్తూ వ్యవసాయం చేసుకుంటున్న కుటుంబాల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. భూములకు సంబంధించిన హక్కులు, పత్రాలను పూర్తిగా పరిశీలించి, చట్టపరమైన ప్రక్రియను పాటించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టవద్దని అటవీశాఖ అధికారులను కోరారు. పేద కుటుంబాల జీవనాధారాన్ని దెబ్బతీసే చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.మురిమడుగు గ్రామస్తుల సమస్య పరిష్కారం అయ్యే వరకు వారి తరపున చట్టబద్ధంగా పోరాడుతామని జాన్సన్ నాయక్ స్పష్టం చేశారు. ప్రజల హక్కులు, జీవనాధారం కాపాడే విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు.

# మామునూరు విమానాశ్రమంకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలనీ

## తెలంగాణ ఇంటలెక్షువల్ ఫోరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**మన దునియా,హనుమకొండ:అక్టోబర్ 01**

తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 2న శుక్రవారం మధ్యానం రెండు గంటలకు హన్మకొండ ప్రెస్ క్లబ్లో దొడ్డి కొమురయ్య పేరును వరంగల్ మామునూరు విమానాశ్రయం కు పెట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుంది ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి హాజరూ అవుతారు ప్రపంచంలోనే తెలంగాణ మట్టి మనుషులు చేసిన సాయుధ పోరాటం ఉద్యమాల చరిత్రలో ప్రాముఖ్యత సంతరించుకుంది 1946 జూలై 4న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో తుపాకీ గుళ్లకు ఎదురుగా నిలిచి దొడ్డి కొమరయ్య అమరత్వం పొందడం జరిగింది గుర్తుగా వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ కు దొడ్డి కొమరయ్య పేరును పెట్టడం అమరవీరులకు మనం ఇచ్చే నివాళిగా ఇంటలెక్చువల్ ఫోరం భావిస్తుంది ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసిన రాజరికపు చరిత్రలు భూస్వామ్య దోపిడీ చరిత్రలో తెలంగాణ నిర్మాణాలకు అవసరం లేదని ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన వీరుల పేర్లను పెట్టాలని తెలియజేయడం జరిగింది తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా వెట్టి చాకిరి విముక్తి అయింది ప్రజా రాజ్యాధికారం కోసం అనేక మంది వీరులు త్యాగం చేశారు చాకలి ఐలమ్మ షేక్ బంధకి దొడ్డ కొమురయ్య లాంటి అనేకమంది భూములు గుంజుకున్నా భూస్వాముల పేర్లు ప్రజా కార్లు దేశముఖల పేర్లు రాజరీక చరిత్ర పేర్లు తెలంగాణ ప్రాంతంలో కొనసాగడానికి వీలులేదని ఆత్మగౌరవం కోసం ప్రాణాలు ఇచ్చిన పీర్ల చరిత్ర ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని కులాలకు మతాలకు అతీతంగా దొడ్డ కొమురయ్య పేరు సమచితంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ప్రభుత్వం దొడ్డి కొమరయ్య పేరు పెట్టని పక్షంలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయిందని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది ముఖ్యమంత్రి గతంలో ఒక సమావేశంలో దొడ్డి కొమురయ్య పేరును పెడతామని మాట్లాడడం జరిగింది ఇప్పుడు మాట మార్చితే తెలంగాణ బహుజన ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది. కాబట్టి సాయుధ పోరాట అమరుల పేర్లు పెట్టాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని అన్ని వర్గాల ప్రజలు ప్రజా సంఘాలు విద్యార్థి యువజన సంఘాల నాయకుల పాల్గొని విజయవంతం చేయాలని, తెలంగాణ ఇంటలేక్షవల్ ఫోరం కోరుతుంది

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
RNI Number TELTEL/2023/85680
శుక్రవారం
అక్టోబర్ 02, 2026

# డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎంపికపై గందరగోళం

## రద్దయిన జాబితా స్థానంలో మళ్లీ ఎంపికపై అభ్యంతరాలు.. 69 ఇళ్లకు 13 చీట్లే

## అర్హుల జాబితా ఏమైంది? మళ్లీ విచారణ చేపట్టాలని దరఖాస్తుదారుల డిమాండ్

**నిజామాబాద్ జిల్లా: మన దునియా ప్రతినిధి:మోర్తాడ్,అక్టోబర్ 1:**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై గందరగోళం నెలకొంది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని పలువురు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. గతంలో ఎనిమిది మంది గెజిటెడ్ అధికారులు నిర్వహించిన సర్వే ఆధారంగా రూపొందించిన అర్హుల జాబితాను పరిగణనలోకి తీసుకోకుండా తాజాగా ఎంపిక చేపట్టడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం 69 ఇళ్లకు డ్రా నిర్వహించాల్సి ఉండగా కేవలం 13 చీట్లు మాత్రమే తీశారని, మిగిలిన 56 ఇళ్లకు డ్రా నిర్వహించలేదని దరఖాస్తుదారులు తెలిపారు. ఇందులో 25 ఇళ్లను ప్రత్యేక అధికారి కోటా కింద కేటాయించగా, మరో 31 ఇళ్లపై స్పష్టత లేదని పేర్కొన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లు, గోవింద్‌రెడ్డి కాలనీ, పోచమ్మగల్లీలో ప్లాట్లు పొందిన కొందరికి కూడా ప్రస్తుతం డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించినట్లు ఆరోపించారు. ఇల్లు ఉన్నవారికి, ఒక్క కుమారుడు మాత్రమే ఉన్న కుటుంబాలకు సైతం ఇళ్లు కేటాయించారని కొందరు దరఖాస్తుదారులు పేర్కొన్నారు. ఎనిమిది మంది గెజిటెడ్ అధికారులు నిర్వహించిన సర్వే, వారు రూపొందించిన అర్హుల జాబితా పరిస్థితి ఏమిటో అధికారులు స్పష్టం చేయాలని కోరుతున్నారు.ఎంపిక ప్రక్రియపై సమగ్రంగా మరోసారి విచారణ నిర్వహించి, నిబంధనల ప్రకారం అర్హులను గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని దరఖాస్తుదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా సర్కిల్ ఇన్స్పెక్టర్ల (సీఐ) బదిలీ

## 13 మంది సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడి

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

కమిషనరేట్ పరిధిలో..టౌన్‌సీఐగా ఉన్న గణపతి శ్రీనివాస్‌రాజ్‌ను సీఎస్‌బీకి ట్రాన్స్‌ఫర్ చేశారు. అలాగే ఆర్మూర్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సత్యనారాయణ టౌన్‌సీఐగా నియమితులయ్యారు. నిజామాబాద్ నార్త్ రూరల్ సర్కిల్ నుంచి శ్రీనివాస్‌ను ఒకటవ టౌన్ పీఎస్‌కు ఎస్‌హెచ్‌వోగా ట్రాన్స్‌ఫర్‌చేశారు. అక్కడ పనిచేస్తున్న రఘుపతిని ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు అందాయి. సౌత్ రూరల్ సర్కిల్ నుంచి నిరూడి సురేష్‌కమార్‌ను పీసీఆర్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆయన స్థానంలో ధర్పల్లిలో ఉన్న భిక్షపతిని నియమించారు. ధర్పల్లి సర్కిల్‌కు పీసీఆర్‌లో ఉన్న రామన్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు.ట్రాఫిక్ సీఐ ప్రసాద్ మహిళా పోలీస్‌స్టేషన్‌కు..ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా నియమితులయ్యారు. ఉమెన్ పోలీస్‌స్టేషన్ సీఐ శ్రీలతను హైదరాబాద్ ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అలాగే వీఆర్‌లో ఉన్న శ్రీనివాస్‌ను నార్త్ రూరల్ సర్కిల్‌లో నియమించారు. సీఎస్‌బీలో ఉన్న శ్రీధర్ రెడ్డిని నిజామాబాద్ రూరల్ పీఎస్‌కు బదిలీ చేశారు.




గణపతి శ్రీనివాస్‌రాజ్ సీఎస్‌బీలో నియమితులయ్యారు. అలాగే ఆర్మూర్ పీఎస్ ఎస్‌హెచ్‌వోగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఓడీ శ్రీకాంత్‌గౌడ్ ట్రాన్స్‌ఫర్ అయ్యారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ఐజీ ఆదేశాలు పేర్కొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాతలకు సన్మానం

## రక్తదాతల సేవలు అభినందనీయం

## డి.ఎస్.పి మధుసూదన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లా.కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిస్వార్ధంగా అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని అందజేస్తున్న రక్తదాతలు లక్కబత్తిని రవికుమార్ (దోమకొండ),ఎండి వాజిద్ (ఏ ఆర్ కానిస్టేబుల్),బద్దం నిశాంత్ రెడ్డి (భిక్నూర్), ఎండి జమీల్ అహ్మద్,పర్ష వెంకటరమణ లను కామారెడ్డి డి.ఎస్.పి మధుసూదన్ మరియు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి డిఎస్పి మధుసూదన్ మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాతలు అని ఆపదలో ఉన్న వారి కోసం ఎంత దూరమైనా వెళ్లి రక్తదానం చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన రక్తదాతల సేవలు అభినందనీయమని 20 సంవత్సరాల డాక్టర్ బాలు ఆధ్వర్యంలో రక్తదానంలో చేసుకున్న సేవలను అభినందించడం జరిగింది. ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 నుండి రక్తదాన కార్యక్రమాలను కామారెడ్డి నుండి ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడం జరుగుతుందని, 20 సంవత్సరాల కాలంలో వేలాది యూనిట్ల రక్తాన్ని తల సేమియా బాధిత చిన్నారులకు 6000 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించి భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్స్ ఆఫ్ రికార్డు లను స్వచ్ఛందంగా ముందుకు వచ్చే రక్తదాతల సహకారంతోనే సాధించడం జరిగిందని అన్నారు.నిస్వార్ధంగా సేవ చేస్తున్న రక్తదాతలను అభినందించాల్సిన బాధ్యత సమాజం పైన ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు ఎండి జమీల్



అమ్మద్,తెలంగాణ ఫార్మా కౌన్సిల్ సభ్యులు, ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి,రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు కుసుమ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, సలహాదారులు జలిగామ శ్రీకాంత్,రెడ్ క్రాస్ సభ్యులు, రక్తదాతలు పాల్గొనడం జరిగింది.

# ఆస్తులపై బహిరంగ విచారణకు కేటీఆర్ సవాల్

- సిట్టింగ్ న్యాయమూర్తితో దర్యాప్తు జరపాలని డిమాండ్
- ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం

**హైదరాబాద్, అక్టోబర్ 01 మన దునియా ప్రతినిధి :**

తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తమ కుటుంబ ఆస్తులతో పాటు ముఖ్యమంత్రి కుటుంబ ఆస్తులపై కూడా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని బహిరంగంగా డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సిరిసిల్ల పర్యటనలో ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలపై స్పందించిన కేటీఆర్, వ్యాపారం చేయడం తప్పు కాదని పేర్కొన్నారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని, ప్రస్తుతం మూడు హోటళ్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో దాఖలు చేసిన అఫిడవిట్లలో తన ఆస్తుల వివరాలను పూర్తిగా వెల్లడించానని చెప్పారు. ప్రజల ముందు అన్ని వివరాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

# గని కార్మికుల ప్రాణ రక్షనే ప్రథమ కర్తవ్యం

**మన దునియా, అక్టోబర్ 01,మంచిర్యాల జిల్లా**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ సెప్టెంబర్2026 మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత కార్మిక సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, గడిచిన సెప్టెంబర్ మాసంలో మందమర్రి ఏరియా 130% బొగ్గు ఉత్పత్తి సాధించడంతో పాటు 105% ఓవర్ బర్డెన్ (ఓబీ) తొలగింపు లక్ష్యాన్ని పూర్తి చేసిందని వివరించారు.అండర్ గ్రౌండ్ (అంతర్గత) గనులలో ఉద్యోగుల గైర్హాజరు వలన ఉత్పత్తికి కొంత విఘాతం కలుగకుండ, ఈ సమస్యను అధిగమించడానికి యూనియన్ నాయకులతో కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ఓసీపీలలో పేలుడు పదార్థాల పరిమాణం, వాడే డిలే డెటోనేటర్ల సమయం ఆధారంగా పేలుడు యొక్క తీవ్రత (గ్రౌండ్ వైబ్రేషన్ అండ్ నాయిస్) సురక్షిత పరిమితుల్లోనే




ఉండేలా మైనింగ్ ఇంజనీర్లు డిజైన్ చేస్తారు.ప్రమాదాల నివారణ (ఫ్లైరాక్స్ కంట్రోల్): పేలుడు జరిపినప్పుడు రాళ్లు మట్టి ముక్కలు గాలిలోకి ఎగిరిపడకుండా (ఫ్లైరాక్స్) తగిన విధంగా జాగ్రత్తలు తీసుకుంటారు. ఈ పరిధి గరిష్టంగా 300 మీటర్ల లోపే పరిమితమయ్యేలా చర్యలు ఉంటాయి.గని కార్మికుల ప్రాణరక్షణే ప్రథమ కర్తవ్యం భూగర్భ గనుల్లో సురక్షిత బ్లాస్టింగ్ విధానాలు భూగర్భ గనుల్లో (అండరగ్రౌండ్ మైన్స్) బొగ్గు, ఖనిజాల వెలికితీత కోసం నిర్వహించే బ్లాస్టింగ్ ప్రక్రియ అత్యంత సున్నితమైనది మరియు జాగ్రత్తతో కూడుకున్నది. గనుల్లో పనిచేసే ఉద్యోగులకు, శ్రామికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, అత్యున్నత భద్రతా ప్రమాణాలను (సేఫ్టీ స్టాండర్డ్స్) పాటిస్తూ బ్లాస్టింగ్ సిస్టమ్‌ను రూపొందించడం జరుగుతుందని అన్నారు, అండర్ గ్రౌండ్ లోనూ ఓసీలలోను జరిగే బ్లాస్టింగ్ విధానాన్ని పిపిటి ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు.అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తితోపాటు సంక్షేమ కార్యక్రమాలు కూడా సింగరేణి యాజమాన్యం ముందుంటుందని ఈ సంవత్సరానికి గాను మహిళలకు, యువతీ యువకులకు, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్ మరియు కంప్యూటర్ శిక్షణ తరగతులు ఈ నెలలో ప్రారంభించుకోబోతున్నాం.ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న రామకృష్ణాపురం ఓసిపి అతి త్వరలోప్రారంభించుకోబోతున్నాం.ఉద్యోగుల అధికారుల సహాయ సహకారాలతో అండర్ గ్రౌండ్ గనులలో 100% ఉత్పత్తి సాధించేలా, అలాగే ప్రతి ఒక్కరూ రక్షణ (సేఫ్టీ) మరియు నాణ్యత (క్వాలిటీ) తో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి నెలా వెల్ఫేర్ ఆఫీసర్లు పర్సనల్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కేకే ఏజెంట్ ఖాదిర్, కేకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం, బాలాజీ భగవతి జ, డీజీఎం పర్సనల్ సిహెచ్. అశోక్, డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్, సీనియర్ పిఓ కార్తీక్ పాల్గొన్నారు

# చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 1**

చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో గురువారం వార్షిక తనిఖీ నిర్వహించారు. నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంతరావు ఆధ్వర్యంలో ఈ తనిఖీ జరిగింది. స్టేషన్‌లోని వివిధ రికార్డులు, రిజిస్టర్లు, కేసుల వివరాలను డీఎస్పీ పరిశీలించారు.నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విధుల్లో అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని డీఎస్పీ హనుమంతరావు సూచించారు.



RNI Number
TELTEL/2023/85680

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

**ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడులు ఆపాలి**

**టీజేఎంయు యూనియన్ జర్నలిస్టుల మహాసభను జయప్రదం చేయండి -సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ అక్టోబర్ 1/ మన దునియా,**

అశ్వారావుపేట:తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ టీజేఎంయు ఆధ్వర్యంలో అక్టోబర్ 8న అశ్వారావుపేటలో జరగనున్న నియోజకవర్గ ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పిలుపునిచ్చారు.గురువారం మూకమామిడిలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి ఉదయ రాఘవేంద్ర అధ్యక్షతన సంఘ కరపత్రాన్ని ఆవిష్కరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఎండనక,వాననక అహోరాత్రులు కష్టపడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారన్నారు.అలాంటి కలం యోధులకు సరైన వృత్తి భద్రత,ఆరోగ్య భద్రత,ఇళ్ల స్థలాలు లేకపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న బెదిరింపులు,అక్రమ కేసులు,వేధింపులను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.టీజేఎంయు రాష్ట్ర అధ్యక్షులు ఇనపనూరి ప్రభాకర్ గారి నాయకత్వంలో జరుగుతున్న ఈ పోరాటానికి తమ తరపున పూర్తి మద్దతు ఉంటుందన్నారు.అక్టోబర్ 8 వ తేదీన కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ వేదిక అశ్వారావుపేట లో జరిగే ఈ మహాసభకు అశ్వారావుపేట నియోజకవర్గంలోని ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా జర్నలిస్టులందరూ ఐక్యంగా తరలిరావాలని,10 ప్రధాన డిమాండ్ల సాధన కోసం జరిగే ఈ హక్కుల మహాసభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీజేఎంయు నాయకులు నియోజకవర్గ పాత్రికేయులు ఎన్ సుబ్బారావు,ది రాములు,టీ సత్యనారాయణ,ఎన్ హనుమంత్ మండల నాయకులు పాత్రికేయులు గంట వెంకటేశ్వర్లు,ఈసం విజయ్,గడ్డం వెంకటేష్,శేషు,రవి చంద్,రాము,నరసింహారావు మరియు వెంకటేష్ తుదితర పాత్రికేయులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -01మన దునియా,**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బోధించేందుకు స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మొండయ్య తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3 నుంచి 10వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. ఎంపికైన స్పెషల్ ఎడ్యుకేటర్లకు నెలకు రూ.16,500 వేతనం చెల్లించనున్నట్లు వెల్లడించారు.నియామకానికి సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఖాళీల వివరాలు తదితర పూర్తి సమాచారాన్ని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి తెలుసుకోవాలని డీఈఓ సూచించారు

# జర్నలిస్టుల సమస్యలపై సమరశంఖం.. జిల్లా వ్యాప్తంగా తరలిరండి...

**సూర్యాపేట,టౌన్ అక్టోబర్ 1:మన దునియా,**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజేఐజేయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చలసాని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గాంధీ జయంతి సందర్భంగా ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన అనంతరం కొత్త బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేస్తామన్నారు.జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఆరోగ్య కార్డులు కల్పించాలని, బస్సు ప్రయాణ రాయితీని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను నియంత్రించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి బత్తుల మల్లికార్జున్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# గాంధీ ఒక వ్యక్తి కాదు, అజేయమైన సిద్ధాంతం

**- తరాల దిక్సూచి గాంధీ జీ.**

**- ప్రపంచ నేతలకు ఆదర్శమూర్తి గాంధీ.**

**- విష ప్రచారాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత యువతదే.**



మహాత్మా గాంధీ భావజాలం, ఆయన ఆచరించిన మార్గం నేటి తరం యువతకు నిత్య నూతనమైన దిక్సూచి. కష్టాలు ఎదురైనప్పుడు అధైర్య పడకుండా సత్యాన్ని, ధైర్యాన్ని ఆయుధాలుగా చేసుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించే తత్వాన్ని గాంధీజీ జీవితం యువతకు నూరిపోస్తుంది. గాంధీజీ ఈ దేశ యువతకు అత్యున్నత ఆదర్శమూర్తి. ఎందుకంటే ఆయన ఎప్పుడూ చెప్పిన మాటే ఆచరించారు. నాటి యువతను ప్రభావితం చేసినట్లే, నేటి యువత కూడా తమ ఆలోచనలు, మాటలు, చేతలలో నిజాయితీ తో పాటు పారదర్శకత కలిగి ఉండేలా ఆయన మార్గం ప్రోత్సహిస్తుంది. దండి మార్చ్ వంటి సుదీర్ఘ పాదయాత్రలు లేదా సుదీర్ఘమైన ఉపవాస దీక్షలు ఆయన శారీరక, మానసిక దృఢత్వానికి నిదర్శనం. యువత తమ లక్ష్యాల సాధనలో క్రమశిక్షణతో ఎలా ముందడుగు వేయాలో దీని ద్వారా నేర్చుకోవచ్చు. నూలు వడకడం, చేతివృత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా 'స్వదేశీ' సూత్రాన్ని ప్రబోధించారు. నేటి యువత ఉద్యోగార్థులుగా మాత్రమే కాకుండా, 'స్టార్టప్‌'లు స్థాపించి ఇతరులకు ఉపాధి కల్పించే ఆంట్రప్రెన్యూర్లుగా మారడానికి ఈ భావనే మూలం. "ప్రపంచంలో నువ్వు చూడాలనుకుంటున్న మార్పును ముందుగా నీలో తీసుకోరా" అనే సూత్రం సమాజాన్ని విమర్శించే ముందే తమ పాత్ర ఏమిటో గుర్తించే నైతిక బాధ్యతను యువతకు బోధిస్తుంది. కేవలం పాఠ్యపుస్తకాలలోని పాఠాలకో, అక్టోబర్ 2వ తేదీన జరిపే వేడుకలకో పరిమితం కాకుండా, యువత గాంధీజీ గొప్పతనాన్ని లోతుగా అర్థం చేసుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి. గాంధీజీ రాసిన "నా సత్యశోధన" పుస్తకాన్ని యువత తప్పక చదవాలి. ఒక సామాన్య మానవుడు తనలోని లోపాలను, తప్పులను ఎలా ఒప్పుకుంటూ 'మహాత్ముడిగా' మారాడో ఈ పుస్తకం స్పష్టంగా చూపిస్తుంది. అహ్మదాబాద్‌లోని 'సబర్మతి ఆశ్రమం' లేదా వార్ధాలోని 'సేవాగ్రామ్' వంటి ప్రదేశాలను సందర్శించడం ద్వారా గాంధీజీ పాటించిన నిరాడంబరత, పర్యావరణ స్పృహ తెలుస్తాయి. అలాగే భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ వంటి ఇతర నేతలతో గాంధీజీ జరిపిన సంభాషణలు, లేఖలు చదవడం ద్వారా నాటి భిన్నమైన సిద్ధాంతాల పట్ల ఆయన చూపిన గౌరవం, ప్రజాస్వామ్య దృక్పథం అర్థమవుతాయి. గాంధీజీ ధైర్యం కత్తితోనో, తుపాకీతోనో చూపించినది కాదు. అది అసామాన్యమైన ఆత్మబలం. ప్రపంచంలోనే అత్యంత శక్తి వంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరిస్తూ, వారి తుపాకీ గుళ్లకు ఎదురొడ్డి నిలబడ్డారు. శత్రువు దాడి చేసినా సహనాన్ని కోల్పోకుండా వారి మనస్సాక్షిని తట్టడమే గాంధీ చూపిన అసలైన ధైర్యం. దేశ విభజన సమయంలో నవఖాలీ ప్రాంతంలో రక్తపాతం, కోలాహలం జరుగుతుంటే, ప్రాణాలకు తెగించి ఒంటరిగా అక్కడికి వెళ్లి హిందూ-ముస్లిం మైత్రి కోసం శాంతి యాత్ర చేశారు. నాటి బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ మౌంట్‌బాటన్ గాంధీజీని "వన్ మ్యాన్ బౌండరీ ఫోర్స్" అంటే ఒక్కడే ఒక సైన్యంలాంటి వాడు అని ప్రశంసించారు.గాంధీజీ ఆలోచనా విధానం భారతదేశ సరిహద్దులను దాటి ప్రపంచవ్యాప్తంగా ఎందరో మహోన్నత నాయకులకు దిశానిర్దేశం చేసింది. అమెరికాలో నల్లజాతి ప్రజల పౌర హక్కుల పోరాటంలో మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ గాంధీజీ అహింసాత్మక 'సత్యాగ్రహం' సూత్రాన్ని హృదయపూర్వకంగా ఆచరించారు. "క్రీస్తు మనకు సందేశాన్ని ఇస్తే, గాంధీజీ దాన్ని ఆచరించే మార్గాన్ని చూపించారు" అని ఆయన పేర్కొన్నారు. దక్షిణాఫ్రికాలో సుదీర్ఘకాలం సాగిన వర్ణవివక్ష వ్యతిరేక పోరాటంలో నెల్సన్ మండేలా గాంధీజీని తన ఆదర్శంగా తీసుకున్నారు. మయాన్మార్‌లో ఆంగ్ సాన్ సూకీ సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి గాంధీజీ శాంతియుత నిరసన మార్గాన్నే ఎంచుకున్నారు. ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ గాంధీజీ గొప్పతనాన్ని కొనియాడుతూ "రాబోయే తరాల వారు రక్తమాంసాలు కలిగిన ఇలాంటి ఒక వ్యక్తి నిజంగా ఈ భూమిపై నడిచాడంటే నమ్మలేక పోవచ్చు" అని ప్రశంసించారు.అయితే, ఈనాడు ఏసీ గదుల్లో కూర్చుని, సోషల్ మీడియా వేదికగా చరిత్రను వక్రీకరిస్తూ గాంధీజీపై తప్పుడు కథనాలు ప్రచారం చేసే కొన్ని సంస్థలు, కుట్రపూరిత శక్తులు ఎక్కువయ్యాయి. నాడు స్వాతంత్ర్య పోరాటంలో ఒక్క చుక్క రక్తం చిందించని, బ్రిటిష్ వారికి లొంగిపోయి జీవించిన కొన్ని సంస్తలు ఈనాడు జాతిపిత త్యాగాన్ని అవమానించడానికి తెగబడుతున్నాయి. నాటి చరిత్ర తెలియని నేటి యువతను తమ రాజకీయ స్వార్థం కోసం దిశాతప్పించేందుకు ఈ సంస్థలు గాంధీజీపై విషప్రచారం చేస్తున్నాయి. ఏ రోజూ దేశం కోసం సొంత సుఖాలను వదులుకోని ఈ విమర్శకులు కోట్లాది మంది ప్రజలను ఏకం చేసిన గాంధీ నైతిక ధైర్యాన్ని ప్రశ్నించడం సిగ్గుచేటు.నేటి యువతకు విజ్ఞప్తి ఒక్కటే, వాట్సాప్ యూనివర్సిటీలు, సోషల్ మీడియా ప్రచారాలు, రాజకీయ అజెండాలతో పనిచేసే సంస్థల తప్పుడు కథనాలను గుడ్డిగా నమ్మకండి. గాంధీ జీని విమర్శించే ముందు ఆయన రాసిన అసలైన పుస్తకాలు, నాటి చారిత్రక ఆధారాలు చదవండి. లండన్‌లో దక్కే వైభవాన్ని, కోట్ల ఆస్తిని త్యజించి, ఈ దేశ పేదల కోసం అర్ధనగ్నంగా మారిన ఆ మహాత్ముడి త్యాగం ముందు, నేటి విమర్శకుల కుట్రలు, ఫేక్ ట్రోలింగ్‌లు ఎంతమాత్రం నిలవలేవు. గాంధీ జీ ఒక వ్యక్తి కాదు.ఆయనొక అజేయమైన సిద్ధాంతం. యువత ఆ సత్యాన్ని గ్రహించి, విష ప్రచారాలను తిప్పికొట్టి గాంధీ జీ చూపిన శాంతి, సత్యం, అహింసా మార్గంలో నడవడమే దేశానికి ఇచ్చే నిజమైన నివాళి.

# బీజేపీ ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా మన దునియా,**




భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రకటించారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ ఆదేశాల మేరకు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శులుగా పెద్దపల్లికి చెందిన కుక్క వంశీ, ఎన్టీపీసీ రామగుండానికి చెందిన దబ్బెట కమలాకర్, కమాన్‌పూర్‌కు చెందిన మల్లారపు అరుణ్ కుమార్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా బుషిపాక సంతోష్, దాసరి శ్రావణ్, చిలుక తిరుపతి, దుర్గం తిరుపతి, అన్నారపు సాయి మౌనిక, కనుకుంట్ల జోగేందర్‌లను నియమించారు.కార్యదర్శులుగా జనగామ శివ రామకృష్ణ, జంజర్ల శ్రీనివాస్, బూడిద తిరుపతి, జంగం పోషయ్య, పాసులు శివ, కల్లెపల్లి అంజి, బుంగ మహేష్, మొలుగూరి రవీందర్, డోలె అర్జయ్య, సకినాల కృష్ణలను ఎంపిక చేశారు. కోశాధికారిగా గంధం శంకర్, మీడియా ఇన్‌చార్జిగా గోషిక రమేష్, ఐటీ, సోషల్ మీడియా బాధ్యతలకు చిలుముల రజితను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా గట్ట అంకయ్య, దాసరి రమ్య, కుమ్మరి మల్లేష్, చిలుముల సాగర్, కుక్క శ్రీనివాస్‌లను నియమించారు. నూతన కార్యవర్గం పార్టీ బలోపేతానికి, ఎస్సీ మోర్చా కార్యక్రమాలను జిల్లాలో విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని నాయకులు సూచించారు.

# సౌర విద్యుత్‌పై అవగాహన కల్పించడం అభినందనీయం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా మన దునియా,**



ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకంతో ప్రజలకు కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.గురువారం పెద్దపల్లి డివిజన్ కార్యాలయంలో టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో సౌర విద్యుత్ విక్రేతలతో కలిసి నిర్వహించిన సేవా సేతు శిబిరంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకంపై ప్రచారం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను వారాహి ఎనర్జీస్ మేనేజర్ బూడిద సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పథకం ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, సౌర విద్యుత్ వినియోగం, రాయితీలు తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు. ప్రజలు సౌర విద్యుత్‌ను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వారాహి ఎనర్జీస్ సేల్స్ మేనేజర్లు బడికెల సతీష్, కొండ వెంకటేష్, దాడి అనిల్ పాల్గొన్నారు.

# బొల్లం రామచందర్ కుటుంబానికి టెంట్ హౌస్ యజమానుల ఆర్థిక సాయం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా మన దునియా**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ టెంట్ హౌస్ యజమాని బొల్లం రామచందర్ కుటుంబానికి గోదావరిఖని టెంట్ హౌస్ అసోసియేషన్ అండగా నిలిచింది. గురువారం స్థానిక కాకతీయనగర్‌లోని రామచందర్ స్వగృహానికి వెళ్లిన టెంట్ హౌస్ యజమానులు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం టెంట్ హౌస్ యజమానులు సమిష్టిగా స్వచ్ఛందంగా సమకూర్చిన రూ.27 వేల ఆర్థిక సహాయాన్ని రామచందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారులు వేరుకొండ కోటేష్ గౌడ్, ఎండి అంకుస్, మాజీ అధ్యక్షుడు పంజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముష్క చంద్రమౌళి, మాజీ ఉపాధ్యక్షుడు మొగులోజు కృష్ణమాచారి, ఉపాధ్యక్షుడు బంక రాజేశం, కమిటీ సభ్యుడు కోట సంపత్, మాజీ సలహాదారు ఎనగంటి రాములు, మాజీ సంయుక్త కార్యదర్శి మునిగంటి చేరాలు, టెంట్ హౌస్ యజమానులు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శుక్రవారం
అక్టోబర్ 02, 2026

# ఆర్జీ-1లో సెప్టెంబర్‌లో 3.55 లక్షల టన్నుల బొగ్గు రవాణా

### లక్ష్యానికి మించి 144 శాతం సాధన.. ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యం జీఎం డి. లలిత్ కుమార్

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా మన దునియా**

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో సెప్టెంబర్ నెలలో నిర్దేశించిన లక్ష్యానికి మించి బొగ్గు రవాణా సాధించినట్లు ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్ తెలిపారు. గురువారం ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఉత్పత్తి, రవాణా, కార్మిక సంక్షేమం, భద్రత, ఇతర కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. సెప్టెంబర్ నెలలో ఆర్జీ-1 ఏరియాకు మొత్తం 2,46,000 టన్నుల బొగ్గు రవాణా లక్ష్యం కాగా, 3,55,291 టన్నుల రవాణా చేసి 144 శాతం సాధించినట్లు తెలిపారు. జీడీకే-1,3 ఇంక్లైన్‌లో 17 వేల టన్నుల లక్ష్యానికి 11,210 టన్నులు, జీడీకే-2,2ఏ ఇంక్లైన్‌లో 20 వేల టన్నుల లక్ష్యానికి 14,537 టన్నులు రవాణా చేసినట్లు వివరించారు. జీడీకే-11 ఇంక్లైన్‌లో 19 వేల టన్నుల లక్ష్యానికి 29,410 టన్నులు, జీడీకే-సీఎం-2, 2ఏ, 5 గనుల్లో 1.90 లక్షల టన్నుల లక్ష్యానికి 3,00,134 టన్నుల రవాణా సాధించినట్లు తెలిపారు. అలాగే ఓవర్‌బర్డెన్ తొలగింపులో సెప్టెంబర్ నెలకు 15.70 లక్షల టన్నుల లక్ష్యానికి 15.56 లక్షల టన్నులు, అంటే 99 శాతం సాధించినట్లు జీఎం పేర్కొన్నారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యంగనుల్లో ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని లలిత్ కుమార్ తెలిపారు. జీడీకే-1,3 ఇంక్లైన్‌లో 60 రోజుల భద్రతా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. గనుల్లో పైకప్పు భద్రత, కార్మికుల రక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. కార్మిక సంక్షేమానికి చర్యలుకార్మికులు, వారి కుటుంబాలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలను కూడా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గృహాలు, వైద్య సదుపాయాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, కారుణ్య నియామకాలు తదితర అంశాలపై సెప్టెంబర్ నెలలో చేపట్టిన చర్యలను వివరించారు. కార్మికుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అవసరమైన ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. కార్మికుల పిల్లలకు, ఉద్యోగార్థులకు ప్రాధాన్యంకారుణ్య నియామకాల ప్రక్రియలో భాగంగా వైద్యపరమైన అనర్హతకు సంబంధించిన కేసులు, వారసులకు ఉద్యోగాలు, కేసుల



పరిశీలన, విజిలెన్స్ విభాగానికి పంపిన కేసులు, ఇంటర్వ్యూలకు సంబంధించిన వివరాలను జీఎం వెల్లడించారు. సెప్టెంబర్‌లో పలు కేసులను పరిష్కరించడంతో పాటు మరికొన్ని ప్రక్రియలో ఉన్నట్లు తెలిపారు. పలు కార్యక్రమాల నిర్వహణసెప్టెంబర్ నెలలో ఇంజినీర్స్ డే, చాకలి ఐలమ్మ జయంతి వంటి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా గనుల పరిధిలో వివిధ అవగాహన కార్యక్రమాలు, ఉద్యోగుల శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్మికులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నట్లు జీఎం తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో, ఆర్జి. 1యస్. ఒ. టు జియం చంద్రశేఖర్ ఏరియా ఇంజనీర్ కాశీ విశ్వేశ్వర్ ఏజిఎం ఐఇడి ఆంజనేయులుపర్సనల్ మేనేర్ రెడ్డిమల్ల తిరుపతి డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, డిజియం సివిల్ వరప్రసాద్ ఓసిపి పై ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, ఫారెస్ట్ ఆఫీసర్ కర్ణ అధికారులు సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, హనుమంతరావు,సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పోతుగల్ లో ఘనంగా ‘స్వచ్ఛత హీ సేవ’ కార్యక్రమం!

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -01మన దునియా**

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనే సందేశం తో గురువారం ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం లో గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 17వరకు నిర్వహిస్తున్న ఈ మాస ఉత్సవాలలో భాగంగా గ్రామం లోని ప్రధాన కుడళ్ళ వద్ద పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారుగ్రామాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చి దిద్దే లక్ష్యం తో సాగిన ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లచ్చాలు, అధికారులు పాల్గొన్నారు ప్రజా రవాణా కేంద్రాలకు వద్ద చెత్త ను తొలగిస్తూ పరిసరాల శుభ్రత ప్రాధాన్యత ను ప్రజలకు వివరించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరిని బాధ్యత అని గుర్తు చేశారుప్రతి పౌరుడు తమ ఇల్లు చుట్టూ పక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యావంతమైన సమాజ నిర్మాణం లో బాగ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం మొక్కలు నాటారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పెద్ది గారి శ్రీనివాస్, ఎంపీడీఓ లచ్చాలు, ఎం పి ఓ,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి,పంచాయతీ సిబ్బంది, ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు



# ఓటర్ల ఇళ్లకే బీఎల్‌ఓలు కార్యాలయాలకు పిలవొద్దు

**సూర్యాపేట,టౌన్ అక్టోబర్ 1: మన దునియా**

ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్2026 ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఎస్ఐఆర్2026, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పాల్గొన్నారు. సీఈఓ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను కార్యాలయాలకు పిలిచి నోటీసులు ఇవ్వడం, పత్రాలు స్వీకరించడం చేయరాదన్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేసి, అవసరమైన పత్రాలను ఇంటి వద్దే స్వీకరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఆన్‌లైన్‌లో విచారణ నిర్వహించాలని తెలిపారు. కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, నోటీసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని సీఈఓ సూచించారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల పరిధిలో 31.10.2023ను అర్హత తేదీగా పరిగణించి అర్హులైన గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయాలని తెలిపారు. గతంలో నమోదైన వారు కూడా ప్రస్తుత ప్రక్రియలో మరోసారి నమోదు చేసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులతో సమీక్ష నిర్వహించి, బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పెండింగ్ నోటీసులు అందజేసి ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫారం-6, 7, 8 దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్వో ప్రేమ్‌రాజు, ఎన్నికల విభాగం అధికారులు రాజేందర్‌రెడ్డి, భరత్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.




# కాంట్రాక్టర్ కార్మికులకు విడిఏ పెంపు.. తక్షణమే అమలు చేయాలి

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా మన దునియా**

రామగుండం ఎన్టీపీసీతో పాటు తెలంగాణ ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికులకు వేరియబుల్ డియర్నెస్ అలవెన్స్ (విడిఏ) పెరిగిందని రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షుడు ఎండీ యాకూబ్, ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం వారు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. విడిఏ పెంపుతో కార్మికుల రోజువారీ వేతనాలు పెరిగాయని పేర్కొన్నారు. అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.9 పెరిగి రూ.565, సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.11 పెరిగి రూ.661, స్కిల్డ్ కార్మికులకు రూ.13 పెరిగి రూ.794, హైస్కిల్డ్ కార్మికులకు రూ.15 పెరిగి రూ.933కు చేరినట్లు తెలిపారు. పెరిగిన నూతన వేతన రేట్లు అక్టోబర్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఎన్టీపీసీ యాజమాన్యం, కాంట్రాక్టర్లు ఒప్పందం ప్రకారం పెరిగిన విడిఏను అక్టోబర్ 1 నుంచే కాంట్రాక్టర్ కార్మికులందరికీ వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు.

# గాంధీ నగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన మనాలి ఠాకూర్

**జ్యోతినగర్, ఎన్టీపీసీ: మన దునియా**

50వ డివిజన్ గాంధీనగర్‌లో గురువారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్‌పర్సన్ మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లోని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కార్పొరేటర్ సతీష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో రామగుండంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛత హీ సేవా

### జగన్నాధపురంలో శ్రమదానం చేసిన సర్పంచ్ కుంజా వినోద్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/అక్టోబర్ 1/ మన దునియా**

పరిశుభ్రమైన గ్రామంతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామ పంచాయతీలో గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వయంగా చీపురు పట్టి శ్రమదానంలో పాల్గొన్నారు. పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. ఇళ్లు, వీధులు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్, కాంగ్రెస్ మండల బీఎల్ఏ కో-ఆర్డినేటర్ సురభి రాజేశ్, బీఎల్ఏ చేకుర్తి రామాచారి, బ్యాంకు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



# బాణం గుర్తుకే ఓటు వేయాలి టీడబ్ల్యూయూ అభ్యర్థులను గెలిపించాలి: అశ్వత్థామారెడ్డి

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా మన దునియా**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో గోదావరిఖని ఆర్టీసీ డిపో వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ తెలంగాణ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడబ్ల్యూయూ నాయకులు ముస్తాక్ మహీనుద్దీన్, గ్యారేజ్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి యూనియన్ జనరల్ సెక్రటరీ అశ్వత్థామారెడ్డి, మాజీ ఎంపీ వేణుగోపాలాచారి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మాజీ గ్రేటర్ హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు గతంలో ఎదుర్కొన్న సమస్యలతో పాటు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి యూనియన్ తరఫున కృషి చేస్తామని తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై ఎన్నికల అనంతరం ప్రకటన ఉంటుందని పేర్కొన్నారు. అక్టోబర్ 9న జరిగే ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి టీడబ్ల్యూయూ అభ్యర్థులను గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూయూ కరీంనగర్ రీజియన్ నాయకులు కదారి అంజిరెడ్డి, వై.ఎస్.రెడ్డి, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ నాయకులు ఎం.రాజయ్యతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్మికులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు




# 21వ డివిజన్‌లో ఘనంగా ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా మన దునియా**

రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు 21వ డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం, వీర్లపల్లి ప్రాథమిక పాఠశాలల్లో గురువారం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, డివిజన్ ఇన్‌చార్జి కొక్కిరాల శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చొని అల్పాహారం, పాలు స్వీకరించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టిక విలువలతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతోపాటు పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, బాలాజీ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శుక్రవారం
అక్టోబర్ 02, 2026

# నువ్వే కావాలి హీరోయిన్ రీచా పల్లోడ్ ఇప్పుడు ఏం చేస్తున్నారు?

ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను తన అందం, అమాయకమైన చిరునవ్వు, సహజమైన నటనతో ఆకట్టుకున్న హీరోయిన్లలో రీచా పల్లోడ్ ఒకరు. ముఖ్యంగా తరుణ్ హీరోగా నటించిన 'నువ్వే కావాలి' సినిమాతో ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన రీచా.. క్రమంగా సినిమాలకు దూరమయ్యారు. దీంతో ప్రస్తుతం ఆమె ఏం చేస్తున్నారు? ఎలా ఉన్నారు? అంటూ అభిమానులు, నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు.

### బాలనటిగా సినీ ప్రయాణం

రీచా పల్లోడ్ సినీ ప్రయాణం హీరోయిన్‌గా మొదలుకాలేదు. చిన్న వయసులోనే సినిమాల్లోకి అడుగుపెట్టిన ఆమె.. 1991లో విడుదలైన హిందీ చిత్రం 'లమ్హే'లో బాలనటిగా కనిపించారు. ఆ తర్వాత మరికొన్ని చిత్రాల్లో బాలనటిగా నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం కథానాయికగా మారి తెలుగు, తమిళం, హిందీ భాషల్లో పలు సినిమాల్లో నటించారు.

### 'నువ్వే కావాలి'తో మంచి గుర్తింపు

హీరోయిన్‌గా రీచా పల్లోడ్‌కు తెలుగులో మంచి గుర్తింపు తీసుకొచ్చిన చిత్రం 'నువ్వే కావాలి'. తరుణ్, రీచా జోడీ యువతను విశేషంగా ఆకట్టుకుంది. సినిమా విజయం తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. ఇతర భాషల్లోనూ నటిస్తూ కెరీర్‌ను కొనసాగించారు. 2000లలో పలు సినిమాల్లో కనిపించిన ఆమె.. ఆ తర్వాత వెండితెరపై చాలా అరుదుగా మాత్రమే కనిపించారు. 'మలుపు' ఆమె చివరి తెలుగు చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.

### సోషల్ మీడియాలో మళ్లీ చర్చ

సినిమాలకు దూరమైన తర్వాత రీచా పల్లోడ్ వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆమెకు సంబంధించిన పాత ఇంటర్వ్యూలు, ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో మళ్లీ వైరల్ కావడంతో నెటిజన్లలో ఆమె పేరు మరోసారి చర్చకు వచ్చింది. సినిమాల సంఖ్య పరంగా ఆమె కెరీర్ పెద్దది కాకపోయినా.. 'నువ్వే కావాలి'లో ఆమె పోషించిన పాత్ర మాత్రం ఇప్పటికీ తెలుగు ప్రేక్షకుల జ్ఞాపకాల్లో నిలిచిపోయింది




# బాల్యంలోనే విషాదం.. స్టార్ హీరోయిన్‌గా ఖుష్బూ



దక్షిణాది సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన ఖుష్బూ సినీ ప్రయాణం వెనుక ఎన్నో ఆసక్తికర విషయాలు ఉన్నాయి. ముంబయిలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆమె.. చిన్న వయసులోనే బాలనటిగా సినిమాల్లోకి అడుగుపెట్టారు. అయితే బాల్యంలో ఎదుర్కొన్న కుటుంబ హింస, మానసిక వేదన గురించి ఆమె గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఎనిమిదేళ్ల వయసులో తన తండ్రి నుంచి లైంగిక వేధింపులకు గురైనట్లు ఆమె పేర్కొన్నారు. తండ్రి తన తల్లి, సోదరులపై దాడి చేయడాన్ని కూడా చిన్నతనంలో చూశానని తెలిపారు. బాలనటిగా సినీ ప్రవేశం ఖుష్బూ తొలిసారిగా 'ది బర్నింగ్ ట్రైన్' చిత్రంలో ఓ పాటలో బాలనటిగా కనిపించారు. అప్పటికి ఆమె వయసు పదేళ్లు. ఆ తర్వాత హిందీ చిత్రాల్లో బాలనటిగా కొనసాగారు. 16 ఏళ్ల వయసులో చెన్నైకి వచ్చిన ఆమెను నిర్మాత టి. రామానాయుడు, దర్శకుడు కె. రాఘవేంద్రరావు తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేశారు. వెంకటేశ్ కథానాయకుడిగా నటించిన 'కలియుగ పాండవులు' చిత్రంతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమయ్యారు.

### దక్షిణాదిలో స్టార్ హీరోయిన్‌గా..

తెలుగు, కన్నడ భాషల్లో పలు సినిమాల్లో నటించిన ఖుష్బూ.. రజనీకాంత్ నటించిన 'ధర్మతిన్ తలైవన్' చిత్రంతో తమిళ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. అనంతరం దక్షిణాదిలో వరుస విజయాలతో అగ్ర కథానాయికగా ఎదిగారు. 1991 నుంచి 1996 వరకు తమిళ చిత్రసీమలో అగ్రస్థాయి కథానాయికగా కొనసాగారు. ఆమెకు అభిమానుల్లో ఉన్న క్రేజ్ ఎంతగా ఉండేదంటే.. కొందరు అభిమానులు ఆమె పేరుతో ఆలయం నిర్మించి పూజలు చేసిన సందర్భం కూడా ఉంది.

### 'ఖుష్బూ ఇడ్లీ' నుంచి సినిమాల వరకు

ఖుష్బూకు లభించిన ఆదరణకు గుర్తుగా ఆమె పేరుతో పలు వస్తువులు, వంటకాలు కూడా ప్రాచుర్యంలోకి వచ్చాయి. ముఖ్యంగా 'ఖుష్బూ ఇడ్లీ' అనే వంటకం తమిళనాడులో విశేషంగా ప్రాచుర్యం పొందింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో 200కు పైగా చిత్రాల్లో నటించినట్లు సమాచారం.

### వివాహం.. రాజకీయాల్లోనూ చురుకుగా

2000లో దర్శకుడు సుందర్ సీ.ని ఖుష్బూ వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు అవంతిక, ఆనందిత అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రస్తుతం ఖుష్బూ సినిమాల్లో సహాయ నటిగా కొనసాగుతూనే.. రాజకీయాల్లోనూ చురుకుగా వ్యవహరిస్తున్నారు. బాలనటిగా మొదలైన ఆమె ప్రయాణం.. దక్షిణాది స్టార్ హీరోయిన్‌గా ఎదిగి, ఆ తర్వాత పలు రంగాల్లో కొనసాగడం విశేషం.

# అక్టోబరు 6న 'ఆదర్శ కుటుంబం'




విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. తొలిసారి వెంకటేష్‌ను త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం అక్టోబరు 9, 2026న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గరపడటంతో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది.

### అక్టోబరు 6న ట్రైలర్ విడుదల

'ఆదర్శ కుటుంబం' ట్రైలర్‌ను అక్టోబరు 6న విడుదల చేయనున్నట్లు నిర్మాత నాగవంశీ వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. ట్రైలర్‌లో వెంకటేష్ పాత్ర, త్రివిక్రమ్ శైలిలోని హాస్యం, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ అంశాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### అక్టోబరు 7 నుంచి టికెట్ విక్రయాలు

తెలుగు రాష్ట్రాల్లో 'ఆదర్శ కుటుంబం' టికెట్ విక్రయాలు అక్టోబరు 7 నుంచి ప్రారంభం కానున్నాయి. అంటే సినిమా విడుదలకు రెండు రోజుల ముందే ముందస్తు బుకింగ్స్ అందుబాటులోకి రానున్నాయి. దీంతో వెంకటేష్ అభిమానులు ముందుగానే టికెట్లు బుక్ చేసుకునే అవకాశం ఉంది. ట్రైలర్ విడుదల తర్వాత ప్రచార కార్యక్రమాలు మరింత ఊపందుకోనున్నాయి.

### కుటుంబ ప్రేక్షకులే లక్ష్యంగా..

'ఆదర్శ కుటుంబం' కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన చిత్రమని నిర్మాత నాగవంశీ తెలిపారు. కామెడీ, యాక్షన్, కుటుంబ భావోద్వేగాల కలయికగా సినిమా ఉంటుందని పేర్కొన్నారు. పిల్లల పరీక్షలు పూర్తయిన తర్వాత కుటుంబంతో కలిసి సెలవులను ఈ సినిమాతో ప్రారంభించాలని ఆయన కోరారు. వెంకటేష్, శ్రీనిధి శెట్టితో పాటు నివేదా పేతురాజ్, నారా రోహిత్, పూజిత పొన్నాడ, రావు రమేష్, యువినా పార్థవి, సత్య తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఓటీటీలోకి 'సర్దార్ 2'.. ఐదు భాషల్లో స్ట్రీమింగ్




హీరో కార్తీ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్ 2' ఎట్టకేలకు డిజిటల్ వేదికపైకి వచ్చేసింది. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండానే ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. 'సర్దార్' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిన ఈ సినిమాపై విడుదలకు ముందు భారీ అంచనాలు నెలకొన్నప్పటికీ.. థియేటర్లలో మాత్రం ప్రతికూల స్పందనను అందుకుని ఆశించిన ఫలితాన్ని సాధించలేకపోయింది.

### ద్విపాత్రాభినయంలో కార్తీ

'సర్దార్ 2'కు పి.ఎస్. మిత్రన్ దర్శకత్వం వహించారు. తొలి భాగంలో ఆకట్టుకున్న కార్తీ.. ఈ సినిమాలోనూ ద్విపాత్రాభినయంతో అలరించారు. యాక్షన్, గూఢచారి అంశాలతో కథను కొనసాగించినప్పటికీ థియేటర్లలో ప్రేక్షకుల నుంచి మిశ్రమానికి మించి ప్రతికూల స్పందన లభించింది. ఇప్పుడు ఓటీటీలో అందుబాటులోకి రావడంతో డిజిటల్ ప్రేక్షకుల స్పందన ఎలా ఉంటుందో ఆసక్తిగా మారింది.

### కీలక పాత్రల్లో ప్రముఖులు

ఈ చిత్రంలో విలక్షణ నటుడు ఎస్.జె. సూర్య కీలకమైన, శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్, రజీషా విజయన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. తొలి భాగంతో పోలిస్తే భిన్నమైన కథ, యాక్షన్ అంశాలతో రెండో భాగాన్ని రూపొందించారు. ఐదు భాషల్లో అందుబాటులో 'సర్దార్ 2' ప్రస్తుతం తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది. థియేటర్లలో ఆశించిన స్థాయిలో ఆదరణ పొందని ఈ చిత్రం ఓటీటీ ద్వారా ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.